



సర్పవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిరీక్షిస్తున్న క్రయ, విక్రయదారులు



'రెక్కలు'.. ముక్కలు

- జిల్లాలో అధికార వైసీపీలో నిస్తేజం
- ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత కళ్ల ముందే కనిపిస్తుండడంతో క్యాడర్‌లో కలవరం
- వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని తేలుతుండడంతో భవిష్యత్తుపై బెంగ
- పార్టీలో కొనసాగినా ఉపయోగం లేదనే భావనతో పక్క చూపులు
- అనేక నియోజకవర్గాల్లో పార్టీని వీడి చల్లగా జారుకుంటున్న నేతలు, కార్యకర్తలు
- సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చిన మూడు నియోజకవర్గాల్లో పార్టీ కకావికలం
- ఎక్కడికక్కడ రెండేసి గ్రూపులుగా విడిపోయిన నేతలు, కార్యకర్తలు
- కొందరు రాజీనామాల బాట.. మరికొందరు పార్టీకి దూరం దూరం
- ఎంపీ సీటుకు అభ్యర్థిని బతిమాలి తెచ్చుకోవాల్సిన పరిస్థితిపై ఆందోళన

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ జిల్లాలో అధికార వైసీపీలో నిస్తేజం నెలకొంది. ఎన్నికలకు ముందే పార్టీనేతలు, క్యాడర్‌లో భవిష్యత్తుపై బెంగ అలముకొంది. ఒకపక్క ఓటమి భయంతో ఎమ్మెల్యేల సీట్ల మార్పు, మరోపక్క వెల్లువెత్తుతున్న ప్రజా వ్యతిరేకతతో వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయం వీరిని వెన్నాడుతోంది. దీంతో ఎక్కడికక్కడ నియోజకవర్గాల్లో పార్టీనేతలు, క్యాడర్ ఈసురోమంటున్నారు. భవిష్యత్తుపై ధీమా లేక పక్క చూపులు చూస్తున్నారు. ప్రధానంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చిన మూడు నియోజకవర్గాల్లో వైసీపీ కకావికలం అవుతోంది. పార్టీ నేతలు, కార్యకర్తలు రెండేసి గ్రూపులుగా విడిపోయారు. ఇక్కడ పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోవడంతో అనేకమంది టీడీపీ, జనసేనలో చేరిపోయారు. కొందరు తటస్థులు పార్టీకి దూరంగా జరిగిపోతున్నారు. ఇతర నియోజకవర్గాల్లోను పార్టీ పరిస్థితి ఏమాత్రం బాగోలేదని తెలిసి క్యాడర్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో వీరిని ఆయా ఇంచార్జులు బతిమాలుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా ఎక్కడికక్కడ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు సైతం కాడెత్తేస్తున్న క్యాడర్‌ను చూసి లోలోపల గుబులు చెందుతున్నారు.

ప్చ్.. కష్టమే..

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడ్డ తరుణంలో అధికార వైసీపీలో పునాదులు కదులుతున్నాయి. ఎక్కడికక్కడ వెల్లువెత్తుతున్న ప్రజా వ్యతిరేకతతో పార్టీ నేతలు, క్యాడర్ కలవరపడుతున్నారు. పరిస్థితులు ఏమాత్రం పార్టీకి అనుకూలంగా లేవని తెలిసి బెంగపడుతున్నారు. నియోజకవర్గాల్లో తమ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులపై వ్యతిరేకత దారుణంగా ఉందని తెలిసి గుబులు చెందుతున్నారు. మరోపక్క ఓటమి భయంతో ఏకంగా తమ పార్టీ అధినేత జగన్ సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చుతుండడం ఈ భయాలను మరింత పెంచుతోంది. ఈ నేపథ్యంలో పార్టీకి ఓటమి ఖాయమని విశ్లేషించుకుని అనేకమంది టీడీపీ, జనసేన పార్టీలకు క్యూకడుతున్నారు. ఎక్కడికక్కడ నియోజకవర్గాల్లో వందలాదిమంది పార్టీని వీడిపోతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజావ్యతిరేకతను తట్టుకుని పార్టీ నిలబడడం అయ్యే పని కాదని విశ్లేషించుకుని జంప్ అయిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎక్కడ చూసినా టీడీపీ, జనసేన పార్టీల్లోకి వైసీపీ నేతలు, కార్యకర్తల చేరికలే భారీగా కనిపిస్తున్నాయి. కాగా వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు తమకు జరిగిన మేలేమీ లేదనే ఆగ్రహం మరికొందరు నేతలు, కార్యకర్తలను వెన్నాడుతోంది. జరిగిన అన్యాయం చాల్లే అనే భావన నియోజకవర్గాల్లో వందలాది క్యాడర్, నేతల్లో అలముకొంది. ఫలితంగా ఎక్కడికక్కడ అనేకమంది పార్టీకి రాజీనామాలు చేస్తుండగా మరికొందరు గ్రామాల్లో వైసీపీకి దూరంగా ఉంటున్నారు.

ఆ మూడు నియోజకవర్గాల్లో..

ప్రధానంగా ప్రత్తిపాడు, జగ్గంపేట, పిఠాపురం నియోజకవర్గాల్లో వైసీపీ పరిస్థితి దయనీయంగా మారింది. ఇక్కడ ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలైన పర్వత ప్రసాద్, జ్యోతుల చంటిబాబు, పెండెం దొరబాబు వచ్చే ఎన్నికల్లో ఓడిపోతారనే సర్వే నివేదికల ఆధారంగా జగన్ వీరి టిక్కెట్ చింపేశారు. వీరి స్థానాల్లో కొత్త ఇన్‌ఛార్జులను ఎన్నికల బరిలో నిలబెట్టారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈ మూడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, కొత్తగా వచ్చిన నియోజకవర్గ ఇన్‌ఛార్జుల మధ్య గ్రూపులు పార్టీకి చికాకుగా మారాయి. ఎక్కడికక్కడ ఈ మూడుచోట్ల పార్టీ నేతలు, క్యాడర్ రెండుగా చీలిపోయారు. కొత్తగా వచ్చిన ఇన్‌ఛార్జులకు సహకరించకూడదని ఎమ్మెల్యే వర్గాలు తీర్మానించుకున్నాయి.ప్రత్తిపాడులో అయితే ఎమ్మెల్యే పర్వత ఇప్పటికీ టిక్కెట్ తనకే వస్తుందంటూ ప్రకటనలు జారీ చేస్తున్నారు. తద్వారా కొత్తగా వచ్చిన వరుపుల సుబ్బారావు అభ్యర్థిగా ఉండకపోవచ్చని చెబుతున్నారు. ఇలా వరుస తలనొప్పులతో మూడు నియోజకవర్గాల్లో వైసీపీ ముక్కలుగా చీలిపోయి కకావికలమైంది. అటు కొత్త ఇన్‌ఛార్జులు సైతం పార్టీ ఎమ్మెల్యేలతో తమకు సంబంధం లేదని, ఆయన వర్గాన్ని పార్టీకి దూరంగా ఉంచుతున్నారు. ఇలా తీవ్రంగా మారిన గ్రూపుల బెడదతో పార్టీలో మిగిలిన తటస్థ క్యాడర్, నేతలు సైతం ఎటువైపు ఉండాలో తెలియక, పార్టీ గడ్డు పరిస్థితిని ఊహించుకుని తలపట్టుకుంటున్నారు. పేరుకు ఎమ్మెల్యేలను ప్రజావ్యతిరేకత పేరుతో మార్చినా, ఇప్పుడు కొత్త ఇన్‌ఛార్జులతో కూడా ఒరిగేదేం లేదని చర్చించుకుంటూ కలవరపడు తున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి, పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరిపైనా ప్రజావ్యతిరేకత తీవ్రంగా ఉందని కొత్తగా ఎంపీ టిక్కెట్ దక్కించుకున్న చలమశెట్టి సునీల్ పార్టీకి నివేదిక ఇవ్వడం, వీరిని మార్చకపోతే తనకు కష్టమని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. ఫలితంగా ఇక్కడ కూడా పార్టీ క్యాడర్ పరిస్థితి అయోమయంగా మారింది. పార్టీలో ఇంకా కొనసాగినా ఉపయోగం లేదని వీరంతా చర్చించుకుంటున్నారు. ఇందులో భాగంగా ఎవరికి వారు తమకున్న మార్గాల్లో సంప్రదింపులు జరుపుతూ టీడీపీ, జనసేనలోకి వెళ్లిపోతున్నారు. ఇది చూసి మిగిలిన నేతలు, క్యాడర్ సైతం కళ్లముందే ఖాళీ అవుతున్న పార్టీ దుస్థితిని చూసి నెత్తీనోరు బాదుకుంటున్నారు. తమ అధినేత జగన్ అడ్డగోలు, నియంతృత్వ పాలన పార్టీని ముంచేసిందంటూ కుమిలిపోతున్నారు. అలాగని పార్టీ మారితే టీడీపీ, జనసేనలో ఉన్న తమ ప్రత్యర్థుల ముందు తలెత్తుకుని తిరగలేమని మథనపడుతున్నారు. ఇదంతా ఒకెత్తయితే కాకినాడ ఎంపీ స్థానానికి పోటీ చేసే నాథుడు లేక సునీల్‌ను ఒప్పించి బలవంతంగా నిలబెట్టిన తీరుపైనా పార్టీ నేతలు, క్యాడర్ తలలు పట్టుకుంటున్నారు. పొంచి ఉన్న గడ్డు పరిస్థితులను తల్చుకుని గుండెలు బాదుకుంటున్నారు. చివరకు కొందరు ఎమ్మెల్యేలు సైతం సునీల్‌కు వ్యతిరేకంగా రగిలిపోతున్నారు.

కొత్త సర్వర్‌లో.. సాంకేతిక సమస్యలు

- జగనన్న కాలనీల రిజిస్ట్రేషన్ ప్రక్రియతో నిలిచిన రిజిస్ట్రేషన్లు
- సెంట్రల్ సర్వర్ డౌన్, కంప్యూటర్లలో బఫరింగ్
- గంటల తరబడి క్రయవిక్రయదారుల నిరీక్షణ

సర్పవరం జంక్షన్/పెద్దాపురం, ఫిబ్రవరి 5: జగనన్న ఇళ్ల పట్టాలకు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో సర్వర్లు మొరాయించడంతో ఎక్కడికక్కడ రిజిస్ట్రేషన్లు నిలిచిపోతున్నాయి. రోజులో కొన్నిసార్లు సర్వర్ పనిచేయడం, మిగతా సమయం పనిచేయకపోవడంతో లావాదేవీలు నిలిచిపోతున్నాయి. దీనికితోడు ప్రభుత్వం హడావుడిగా ప్రవేశపెట్టిన నూతన సాఫ్ట్‌వేర్ కార్డ్‌ప్రైమ్ 2.0 కొత్త సమస్యలకు కారణంగా నిలుస్తోంది. పౌరసేవల సరళీకృతంకోసం ప్రభుత్వం స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖలో నూతన సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టింది. కొత్తసాఫ్ట్‌వేర్‌తో రిజిస్ట్రేషన్లు చేసే విధానం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న తరుణంలో ఇళ్లకు రిజిస్ట్రేషన్లు చేయడంతో సాంకేతిక సమస్యలకు తోడు సర్వర్ సమస్యలు వెన్నాడుతున్నాయి.

ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్లు.. మొరాయిస్తున్న సర్వర్లు

కాకినాడ జిల్లాలో స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ ఆధ్వర్యంలో 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. నిత్యం వీటి పరిధిలో వివిధ ఆస్తుల క్రయ, విక్రయాలకు చెందిన 600 పైబడి ఆస్తి క్రయ, విక్రయాలకు చెందిన రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. అన్నీ పాత విధానంలో నిత్యం జరిగేవి. కొత్త విధానం అమల్లోకి వచ్చిన తర్వాత వీటిలో సగానికి రిజిస్ట్రేషన్ల సంఖ్య పడిపోయింది. కొత్త సాఫ్ట్‌వేర్ కావడంతో సర్వర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగంతగ్గింది. ఇటీవల జగనన్న లేఅవుట్లలో కేటాయించిన ఇళ్ల పట్టాలను లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గతంలో పంచాయతీ కార్యదర్శులకు రిజిస్ట్రేషన్‌శాఖపై అవగాహన, రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియపై శిక్షణ ఇచ్చింది. అనంతరం గ్రామ, వార్డు సచివాలయాల్లో జగనన్న ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయించాలని ఆదేశించడంతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. సర్వర్ పూర్తిస్థాయిలో పనిచేయకపోవడంతో సర్వర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలతో రిజిస్ట్రేషన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలవద్ద, గ్రామ,వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్ సమస్యలతో రిజిస్ట్రేషన్లు సక్రమంగాజరగడంలేదు. జగనన్న ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ విధానం అమలు చేయకముందు సర్పవరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మంచిరోజుల్లో రోజుకు 35నుంచి 40 రిజిస్ట్రేషన్లు జరిగేవి. జగనన్నఇళ్లకు రిజిస్ట్రేషన్లు జరుగుతుండడంతో సాంకేతిక లోపాలవల్ల సర్వర్ వేగం నెమ్మదించడంతో రోజులో 15 రిజిస్ట్రేషన్లు పూర్తికాని పరిస్థితులు నెలకొన్నాయి.గంటల తరబడి జాప్యంతో క్రయ,విక్రయదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్త సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్యలపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- ఐదో రోజుకు చేరిన శానిటేషన్ వర్కర్ల ఆందోళన

జీజీహెచ్(కాకినాడ), ఫిబ్రవరి 5: అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కాకినాడ జీజీహెచ్‌లో కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన సోమవారం ఐదోరోజుకు చేరింది. యూనియన్ సభ్యులు జనార్దన్, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 20ఏళ్లుగా జీజీహెచ్‌లో కీలక విభాగాలైన శానిటేషన్‌లో చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నామన్నారు. పీఎఫ్ వాటా కూడా కార్మికుల జీతాలనుంచి ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ నిర్వాహకులు కటింగ్ చేసేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుసార్లు అధికారులు, కాంట్రాక్ట్ సంస్థకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. పీఎఫ్ తాలూకా సొమ్ము యాజమాన్యం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని అన్నారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సీఐటీయూ నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.లక్ష్మిప్రియ, ఆర్.రమేష్, శేషు, వాసు, బి.మంగతాయారు, చంద్రకళ, పుష్షకుమారి, అరుణ, తలుపులమ్మ పాల్గొన్నారు.



కాకినాడ జీజీహెచ్‌లో ఆందోళన చేస్తున్న శానిటేషన్ వర్కర్లు

బండరాళ్లతో.. హడల్

- టిప్పర్ల బాడీ ఎత్తు వరకు పేరుస్తున్న వైనం
- బరకాలను కట్టకుండానే ఉప్పాడ-పిఠాపురం రోడ్డులో రవాణా
- జారిపడితే అంతే సంగతులు
- ఆందోళన చెందుతున్న ప్రయాణికులు



ఉప్పాడ బీచ్‌రోడ్డులో రక్షణ లేకుండానే బండరాళ్లతో ప్రయాణిస్తున్న టిప్పర్

కొత్తపల్లి, ఫిబ్రవరి 5: బండరాళ్లతో వేగంగా దూసుకుపోతున్న టిప్పర్లతో పిఠాపురం-ఉప్పాడ రోడ్డులో ప్రజలు హడలెత్తిపోతున్నారు. కత్తిపూడి, శంఖవరం తదితర ప్రాంతాల నుంచి నల్లబండ రాళ్లను ఉప్పాడ అమీనాబాద్‌లో మినీ హార్బర్ నిర్మాణానికి టిపర్లతో తరలిస్తున్నారు. రేయింబవళ్లు భారీటిప్పర్ల బాడీ అంచు దాటి మోపురం మాదిరిగా బండరాళ్లను లోడ్ చేసి తరలిస్తున్నారు. బండరాళ్లను తరలించే టిప్పర్లపై బరకాలు కప్పకుండా రవాణా చేస్తున్నారు. ఇలా ఎటువంటి బరకాలు కప్పకుండా జనావాసాల మధ్య వేగం గా ప్రయాణించడంవల్ల బండరాళ్లు జారి రోడ్డున పడుతున్నాయి. చాలా సందర్భాల్లో టిప్పర్ల వెనుక ప్రయాణికులకు త్రుటిలో ప్రమాదాలు తప్పాయి. ఉప్పాడ మినీ హార్బర్ వెళ్లే టిప్పర్లు బాడీపై ఎత్తు వరకు బండరాళ్లను నింపుకుని ప్రయాణిస్తున్న తరుణంలో కొత్తపల్లి ఊరచెరువు సెంటర్‌లో చెట్టుకొమ్మకు తగిలి ఎన్నోసార్లు బండరాళ్లు కిందకు జారాయి. అదృష్టకొద్దీ ఎవరికీ ఏ ప్రమాదం జరగకపోవడం ప్రజలు ఊపిరి పీల్చుకొన్నారు. ఇలా ప్రతిసారి బండరాళ్లు తరలించే టిప్పర్లపై బరకాలు కప్పకపోవడం, బండరాళ్లు రోడ్డుపై జారడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులు వ్యక్తం చేస్తున్నారు. అధిక బండరాళ్లతో లోడులో ప్రయాణించడం వల్ల ఉప్పాడ పిఠాపురం రోడ్డులో అడుగున్న ఉన్న రక్షిత నీటి పథకం ప్రధాన పైపులు బద్దలవుతున్నాయి. దీంతో మరమ్మత్తుల అయ్యే వరకు రోజుల తరబడి తాగునీటి కోసం ఎదురు చూడాల్సిందే. సంబంధిత అధికారులు బండరాళ్లను రవాణా చేసే టిప్పర్ల వేగాన్ని నియంత్రించి బండరాళ్లపై బరకాలు కప్పేలా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ప్రజ్ఞా వికాసం పరీక్షను.. విజయవంతం చేయాలి

- పాఠశాల విద్య జోన్-2 ఆర్జేడీ నాగమణి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్జేడీ నాగమణి

కాకినాడ రూరల్, ఫిబ్రవరి 5: ఈనెల 10,11,12 తేదీల్లో ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే 10వ తరగతి ప్రజ్ఞా వికాసం పరీక్షను విజయవంతం చేయాలని పాఠశాల విద్య జోన్-2 ఆర్జేడీ, ఇన్‌ఛార్జ్ డీఈవో జి.నాగమణి తెలిపారు. ఈసందర్భంగా ఈ పరీక్షకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరహాలు, గంగా సూరిబాబు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 5: కారుణ్య నియామకం కింద నలుగురు అభ్యర్థులకు కలెక్టర్ కృతికాశుక్లా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ప్రభుత్వశాఖల్లో విధులు నిర్వర్తిస్తూ వివిధ కారణాలవల్ల మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు సాంఘిక భద్రత కల్పిస్తూ కారుణ్య నియామకం కింద ఇద్దరికి జూనియర్ అసిస్టెంట్లుగా, ఒకరికి వీఆర్వోగా, మరొకరికి ఆఫీస్ సబార్డినేట్‌గా ఉద్యోగాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, ఇన్‌చార్జి డీఆర్వో కె.శ్రీరమణి, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక అధికారుల్లో కదలిక

గండేపల్లి, ఫిబ్రవరి 5: మాటలు చెప్పడమే కానీ క్షేత్రస్థాయిలో పశువులకు గాలికుంట టీకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని సోమవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి పశుసంవర్ధకశాఖలో కదలిక వచ్చింది. పశుసంవర్ధకశాఖ ఏడీ సుంకర సత్యనారాయణ, వెటర్నరీ డాక్టర్ ప్రగడ శ్రీను మండలంలో పర్యటించారు. మురారి, గండేపల్లి, మల్లేపల్లి, తాళ్లూరు, సుబ్బయమ్మపేట, నాయకంపేట, యల్లమిల్లి, నీలాద్రిపేటల్లో పర్యటించి మిగిలిన పశువులకు టీకాలు వేయించారు. మండలంలో పూర్తిస్థాయిలో టీకాలు వేయాలని సిబ్బందికి ఆదేశించారు.

జిల్లాస్థాయి 'స్పందన'కు 378 అర్జీలు

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 5: జగనన్నకు చెబుదాం-జిల్లాస్థాయి స్పందన కార్యక్రమానికి 378 అర్జీలు అందాయి. కాకినాడ కలెక్టరేట్ స్పందన సమావేశమందిరంలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ కృతికాశుక్లా, జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, జడ్పీ సీఈవో ఎ.శ్రీరామచంద్రమూర్తి, ఇన్‌చార్జి డీఆర్వో కె.శ్రీరమణి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కాకినాడ డీఎల్డీవో పి.నారాయణమూర్తిలతో కలిసి ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.



అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

పోలీసు 'స్పందన'కు 58 అర్జీలు

కాకినాడ క్రైం, ఫిబ్రవరి 5: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం 58 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలు నేరుగా విన్న ఎస్పీ సమస్యల పరిష్కారం కోసం తక్షణమే సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారితో మాట్లాడి సత్వరంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళలనుంచి 34 ఫిర్యాదులు, పురుషులనుంచి 24 అర్జీలు స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు. అర్జీదారులకు కాకినాడకు చెందిన చార్టెర్డ్ అకౌంటెంట్ డీపీఆర్ స్వామి సహకారంతో ఉచిత భోజనం అందించారు. అడిషనల్ ఎస్పీ(ఏఆర్) బి.సత్యనారాయణ, డీటీఆర్బీ సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలిచ్చారు.. స్థలాలు చూపించలేదు

- కలెక్టరేట్‌వద్ద సామర్లకోట మండలం కాపవరం గ్రామస్థుల ఆందోళన

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 5: తమకు నవరత్నాల్లో ఇళ్ల పట్టాలిచ్చి నాలుగేళ్లు పూర్తవుతుందని, ఇప్పటివరకు స్థలాలు సామర్లకోట మండలం కాపవరం గ్రామస్థులు సోమవారం కాకినాడ కలెక్టరేట్‌వద్ద ఆందోళన చేపట్టారు. పెద్దాపురం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు వద్దకు వెళ్లినా ఫలితం లేదని, కనీసం కలెక్టర్ అయినా న్యాయం చేయాలని మహిళలు నిరసన తెలియజేశారు. పేదలమైన తమకు ఇళ్ల స్థలాలు ఇస్తామని 91మందికి పట్టాలు ఇచ్చారని, కానీ ఇప్పటివరకు అక్కడ ఇస్తాం ఇక్కడ ఇస్తామని స్థలాలు చూపించలేదని మహిళలు వాపోయారు. కాకినాడలో సీఎం మీటింగ్ పెట్టినప్పుడు సామర్లకోట మండలంనుంచి తాము వచ్చామని, అమ్మా ఎవరైనా అడిగితే తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చేశారని దవులూరి దొరబాబు చెప్పమన్నారన్నారు. స్థలాలు చూపిస్తామని దవులూరి దొరబాబు, నరేష్‌లవి వచ్చి అబద్ధాలు చెప్పారని, వచ్చిన డబ్బులు మేసేశారని ఆరోపించారు. మ్యాప్‌లో స్తంభాలు, రోడ్లు వేసినట్లు చూపించారన్నారు. ఎస్సీపేటలో ఎటువంటి సదుపాయాలు కల్పించలేదన్నారు. ఇప్పుడు 15 రోజుల్లో వీళ్లు దిగిపోతారని, తమకు స్థలాలు ఎవరిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తమకు ఇళ్ల స్థలాలు చూపించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న నవరత్నాల పట్టాదారులు

రత్నగిరిపై శంఖుచక్రాలు, నామం ఏర్పాటు

- 7లో

జనసేన నేతపై కత్తులతో దాడికి ప్రయత్నం

- పోలీసులకు ఫిర్యాదు

- 7లో

ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

- 7లో

మహాశివరాత్రి ఉత్సవాలకు రాట ముహూర్తం

- 7లో



గిరిజన సంప్రదాయ నృత్యాలు



డప్పు వాయిద్యాల సందడి

వైభవంగా గిరిజనోత్సవం

- నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో జాతీయ స్థాయి ఆదివాసీల సాంస్కృతిక మహోత్సవాలు
- విశేషంగా ఆకట్టుకున్న గిరిజన సంప్రదాయ నృత్యాలు
- డప్పు వాయిద్యాలతో మార్మోగిన ప్రాంగణం

కళాకారులతో కలిసి నృత్యం చేస్తున్న రిజిస్ట్రార్ తదితరులు

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 5: సంస్కృతి, సంప్రదాయాలు, సంస్కారాలు గిరిజనుల వారసత్వ సంపద అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ అన్నారు. నన్నయ వర్సిటీ ప్రాంగణంలోని ఎన్టీఆర్ కన్వెన్షన్ భవనంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్) జాతీయ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆదివాసీల సాంస్కృతిక మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. టీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైసీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు కళలలోనే సమాజ వికాసం ఇమిడి ఉంటుందన్నారు. టీఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్పనాయక్ మాట్లాడుతూ ఈ ఉత్సవాలు రెండు రోజులపాటు జరుగుతాయని, ఏపీతో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కళాకారులు వచ్చారన్నారు. కళాకారులు థింసా, తప్పెటగుళ్లు వంటి 35 గిరిజన కళారూపాలను ప్రదర్శిస్తారన్నారు. టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో దేశంలో అంతరించిపోతున్న జాతుల్లో ముఖ్యంగా గిరిజన జాతి ఉందని, ఈ ఆదివాసీ ఆచార సంప్రదాయాలు, కళలను కాపాడుకోవలసిన బాధ్యత తమపై ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని కోరారు. తమ సంప్రదాయ నృత్యాలు, కళలను కాపాడుకునే సమష్టి బాధ్యతలో భాగంగానే ఈ ఉత్సవాలు ఇక్కడ నిర్వహిస్తున్నామన్నారు. గిరిజన జాబితాలో ఇతర కులాలను చేర్చాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నన్నయ వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి.విజయనిర్మల, ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె.ఉపేంద్రరెడ్డి, టీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.విష్ణునాయక్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌నాయక్, నాయకులు రాజకుమార్‌రెడ్డి, భగవాన్, వెస్లీ, రఘు, రామరాజు, వెంకటేష్, వెంకటేశ్వర్లు నాయక్, రఘునాథ్‌నాయక్, మల్లేష్ పాల్గొన్నారు. ఈ ప్రదర్శనల్లో కొందరు విశ్వవిద్యాలయ అధికారులు కూడా కొద్దిసేపు కళాకారులతో కలసి నృత్యాలు చేశారు. తొలుత యూనివర్సిటీ ప్రధాన ద్వారం నుంచి సభ జరిగే భవనం వరకూ కళారూప ప్రదర్శనలతో ఊరేగింపు నిర్వహించారు.



రత్నగిరిపై శంఖుచక్రాలు, నామం ఏర్పాటు

అన్నవరం, ఫిబ్రవరి 5: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో 42 అడుగుల పొడవు, 90 అడుగుల వెడల్పు కొలతలు కలిగి సుమారు 70 లక్షల వ్యయంతో శంఖు, చక్ర, నామాలు ఏర్పాటు చేశారు. సోమవారం ఈవో రామచంద్రమోహన్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా రాత్రి 7 గంటలకు విద్యుత్ దీపాలతో వెలిగించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డీఈ సూర్యనారాయణ, డీఈ రాంబాబు, ఏఈ చౌదరి, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు. సముద్రతీరం నుంచి జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలలో, రైలులో ప్రయాణించే ప్రయాణికులకు సైతం ఈ శంఖు, చక్ర నామాల విద్యుత్ దీప అలంకరణలో కనపడతాయి.

ఐటీడీఏ స్పందనకు 53 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే

రంపచోడవరం, ఫిబ్రవరి 5: ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో సుమారు 53 దరఖాస్తులు అందాయని ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే తెలిపారు. ఆయన సబ్ కలెక్టరు ఎస్.ప్రశాంత్ కుమార్‌తో కలిసి స్పందన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కానివాడ పంచాయతీ సీసీ రోడ్ల పనులు పూర్తి చేయాలని, పింఛన్లు మంజూరు చేయాలని, ఆకూరు పంచాయతీలో జాఫ్రా పంట రైతులకు టార్పాలిన్లు మంజూరు చేయాలని, మాడేరు వాగులో రైతులకు నీరు మళ్లించేందుకు చేసిన ఐ రన్ సెర్లకు చెల్లించాల్సిన సొమ్మును మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు అందాయన్నారు. కార్యక్రమంలో ఎస్డీసీ డీఎస్ శాస్త్రీ, డీడీ అబుసలాం, ఏడీఎంహెచ్‌వో జి.ప్రకాశం, పశుసంవర్ధక డీడీ షరీఫ్, ఏపీడీ ఎ.శ్రీనివాసరావు, డీఈవో మల్లేశ్వరరావు, డీఎస్‌పీవో రాఘవన్, డీఎల్‌పీవో కె.కోటేశ్వరరావు, వైద్యాధికారిణి ఇందిరా పాల్గొన్నారు.

120 పట్టాలపై పాత తేదీతో సంతకాలా?

- బిక్కవోలులో బదిలీ అయిన తహశీల్దార్ నిర్వాకం ఇది..
- సెలవు రోజు వచ్చి సంతకాలు చేయడంపై అనుమానాలు
- ఇళ్ల పట్టాల పేరుతో దోపిడీ: నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

బిక్కవోలు, ఫిబ్రవరి 5: బదిలీ అయిన తహశీల్దార్ వచ్చి పాత తేదీతో 120 పట్టాలపై సంతకాలు పెట్టడం చర్చనీయాంశమైంది. బిక్కవోలులో జగనన్న ఇళ్ల పట్టాల పేరుతో భారీ దోపిడీ జరుగుతుందని, బదిలీ అయిన తహశీల్దార్ ఆదివారం వచ్చి 120 పట్టాలపై సంతకాలు పెట్టడమేమిటని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలతో కలిసి సోమవారం బిక్కవోలు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులను కలిసి విలేకరులతో మాట్లాడారు. బదిలీ అయిన తహశీల్దార్ పోసిబాబు ఆదివారం వచ్చి 120 పట్టాలపై సంతకాలు చేశారని తెలిపారన్నారు. ఈ పట్టాలన్నీ గతంలో జగనన్న లేఅవుట్లలో దారికోసం వదిలిన భూములని తెలిపారు. ఈ పట్టా ఒక్కింటికీ రూ. 1.50 లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బిక్కవోలులో 940 పట్టాలు ఇచ్చారని దీంతో రూ.10 కోట్లు వరకూ చేతులు మారాయన్నారు. పార్టీలకతీతంగా ఇళ్లిస్తున్నామని చెప్పుకుంటున్న నేతలు అనర్హులు, డబ్బులు ఇచ్చిన వారికే పట్టాలు ఇస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ఈ పట్టాలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బదిలీ అయిన తహశీల్దార్ వచ్చి పాత తేదీలతో ఎలా సంతకాలు పెట్టారన్న విషయాన్ని ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తానని రామకృష్ణారెడ్డి వివరించారు. గ్రామానికి చెందిన మాదిరెడ్డి శాంతికి మూడేళ్ల కిందట స్థలం కేటాయించామని పట్టా ఇచ్చి ఇప్పటివరకు స్థలం చూపించకుండా తిప్పుతున్నారన్నారు. ఆమె డబ్బు ఇవ్వకపోవడమే దానికి కారణమన్నారు. ఆయన వెంట దేశం నేతలు పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, పల్లి వాసు, నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, గొర్రెల త్రిమూర్తులు, రాయుడు రామచంద్రరావు, ఇంటి స్థల బాధితురాలు మాదిరెడ్డి శాంతి ఉన్నారు.

సర్పంచుల అక్రమ అరెస్టు దారుణం

- చలో అసెంబ్లీకి వెళ్లకుండా సర్పంచ్‌ల హౌస్ అరెస్టులు
- మహిళా సర్పంచ్ ఇంటి వద్ద ఏఎస్ఐతో బందోబస్తు
- సర్పంచ్‌కు మద్దతు తెలిపిన టీడీపీ నాయకులు



మాచవరంలో సర్పంచ్ ఇంటి వద్ద టీడీపీ నేతల నిరసన

అంబాజీపేట, ఫిబ్రవరి 5: సర్పంచ్‌ల 16 డిమాండ్లు నెరవేర్చాలని మంగళవారం చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో పోలీసులు ఒక రోజు ముందుగానే సర్పంచ్‌లను హౌస్ అరెస్టు చేశారు. వైసీపీ ప్రభుత్వం కాజేసిన ఆర్థిక సంఘం నిధులను తక్షణం సర్పంచ్ ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టే నిరసనను ప్రభుత్వం పోలీసుల ద్వారా అడ్డుకుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షురాలు, మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి విజయవాడకు వెళ్తున్న సమయంలో అంబాజీపేట పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. సర్పంచ్‌తో పాటు ఆమె భర్త నాగాబత్తుల వెంకటసుబ్బారావును అడ్డుకునేందుకు ప్రయత్నించారు. మహిళా సర్పంచ్ ఇంటి వద్ద మహిళా పోలీసులను కాపాలా ఉంచాల్సి ఉండగా పోలీసులు సాధారణ దుస్తులతో ఓ ఏఎస్ఐను బందోబస్తుగా ఉంచారు. దీనిపై టీడీపీ నాయకులు మండిపడ్డారు. చలో అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడంతో సర్పంచ్ శాంతకుమారి ఇంటి వద్ద దీక్ష చేపట్టింది. టీడీపీ నాయకులు సర్పంచ్ ఇంటి వద్దకు చేరుకుని మద్దతు తెలిపారు. ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని నినాదాలు చేశారు. సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం వెళ్తుంటే పోలీసులు గృహ నిర్బంధం చేయడం దారుణమన్నారు. తక్షణం ప్రభుత్వం కాజేసిన ఆర్థిక సంఘం నిధులను సర్పంచ్ ఖాతాలకు జమచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గణపతి వీరరాఘవులు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, అరిగెల బలరామమూర్తి, బొంతు పెదబాబు, చిన్నం బాలవిజయరావు, రవణం రాము, గుడాల ఫణి, పబ్బినీడి రాంబాబు, కొప్పినీడి ఈశ్వరరావు, వార్డు సభ్యులు మద్దతు తెలిపారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు రాట ముహూర్తం



రాట ముహూర్తం నిర్వహిస్తున్న దృశ్యం

సామర్లకోట, ఫిబ్రవరి 5: సామర్లకోట కుమారరామ భీమేశ్వరాలయంలో మార్చి 6 నుంచి 11 వరకూ జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయ ఆవరణలో ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభంలో భాగంగా సోమవారం పందిరి రాట ముహూర్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో డి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలలో పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఉత్సవాలు

భక్తులు, అధికారులు అందరి సహకారంతో మార్చి 6 నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరించాలని సామర్లకోట భీమేశ్వరాలయ ఆలయ ఈవో డి. నాగ మల్లేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆలయ ఆవరణలో మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై వివిధ వర్గాలు, భక్త కమిటీ తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి మహా శివరాత్రి ఉత్సవాలకు భక్తులు విచ్చేయనున్నందున వారికి ఏ అసౌకర్యం లేకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని పలువురు సూచించారు. ఆలయ కోనేరు పుష్కరిణిలో పాతనీటిని పూర్తిగా పంపింగ్ చేసి చెరువు అంతటా ఇసుక వేసిన అనంతరం నీటిని నిల్వ చేయాలని పలువురు భక్తులు సూచించారు. వీఐపీ దర్శనాలతో సాధారణ క్యూలైన్లలో దర్శనాలకు వెళ్లే భక్తులకు ఏ అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు సూచించారు. సమావేశంలో బిక్కిన పరమేశ్వర సాయి సత్యనారాయణ పాల్గొన్నారు.

కోట సత్తెమ్మ తల్లి ఆలయంలో పూజలు

నిడదవోలు, ఫిబ్రవరి 5: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో కోట సత్తెమ్మను సోమవారం పలువురు అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ ఆర్కియాలజీ మ్యూజియం కమిషనర్ జి.వాణీమోహన్ అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాస్, సమిశ్రగూడెం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఎన్‌వీవీ రమేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. వీరితో ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈవో బళ్ల నీలకంఠం, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవిశంకర్, ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, అయినీడి వెంకట కృష్ణ అమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

విశాఖలో ప్రమాదం

సీపీ రెడ్డి హీరో మోటార్స్ షోరూం అధినేత కుమారుడు దుర్మరణం



రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 5: విశాఖపట్నంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజమహేంద్రవరానికి చెందిన సీపీ రెడ్డి హీరో మోటార్స్ షోరూం అధినేత చింతా ప్రసాద్ రెడ్డి తనయుడు చింతా నాగ ప్రణవ్ రెడ్డి (24) మృతిచెందారు. రాజమహేంద్రవరానికి చెందిన సీపీ రెడ్డికి కుమారుడు నాగప్రణవ్‌రెడ్డి, కుమార్తె ఉన్నారు. విశాఖపట్నం గీతమ్స్ కళాశాలలో ప్రణవ్ రెడ్డి ఎంబీఏ చదువుతున్నాడు. కొద్ది రోజుల కిందట సెలవులకు రాజమహేంద్రవరం వచ్చిన ప్రణవ్ ఇటీవల తిరిగి విశాఖ వెళ్లాడు. ఆదివారం రాత్రి రుషికొండ నుంచి తన మోటర్ బైక్‌పై వెళుతుండగా ఎదురుగా బుల్లెట్‌పై అతివేగంగా ఇద్దరు యువకులు వచ్చి ఢీకొట్టారు. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రణవ్ రెడ్డిని ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. నాగప్రవణ్‌రెడ్డి మృతదేహాన్ని సోమవారం రాజమహేంద్రవరంలోని దానవాయిపేట ఇంటికి తీసుకువచ్చి అంత్యక్రియలు చేశారు. జక్కంపూడి విజయలక్ష్మి, టీకే విశ్వేశ్వర రెడ్డి, స్వర్ణాంధ్ర నిర్వాహకుడు డాక్టర్ గుబ్బల రాంబాబు, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, గంటా సునీల్, వ్యాపారవేత్తలు, ప్రముఖులు ప్రణవ్ నివాళులర్పించారు. సీపీ రెడ్డిని కుటుంబీకులు ఓదార్చారు.

జనసేన నేతపై కత్తులతో దాడికి ప్రయత్నం

పోలీసులకు ఫిర్యాదు



వివరాలు వెల్లడిస్తున్న శ్రీనివాసరావు

పిఠాపురం, ఫిబ్రవరి 5: కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల జనసేన పార్టీ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం నలుగురు వ్యక్తులు హల్‌చల్ చేశారు. వారు తనపై కత్తులతో దాడికి ప్రయత్నించారని జనసేన నాయకుడు మాదేపల్లి శ్రీనివాసరావు రాత్రి పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద రోడ్డు మీద నిలుచుని ఫోన్ మాట్లాడుతుండగా, నలుగురు వ్యక్తులు తన వద్దకు వచ్చి వారు తెచ్చుకున్న కత్తులతో దాడికి ప్రయత్నించారని ఫిర్యాదులో తెలిపారు. తాను గట్టిగా కేకలు వేయడంతో టూ వీలర్ మీద పరారయ్యారని పేర్కొన్నారు. రాజకీయంగా జనసేన పార్టీలో చురుకుగా పనిచేయడం చూసి ఓర్వలేక ఈ దాడి చేయించడానికి ప్రయత్నించినట్లు తనకు అనుమానం ఉందని ఫిర్యాదులో తెలిపారు. పిఠాపురం పట్టణ ఎస్ఐ మురళీమోహన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో మాదేపల్లి శ్రీనివాసరావు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి కిరణ్ తదితర నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన బలోపేతం అవ్వడం చూసి ఓర్వలేకే కత్తులతో దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. ఇటువంటి వాటికి జనసైనికులు, నాయకులు బెదిరే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. జనసేన పటిష్టత కోసం మరింత కష్టించి పనిచేస్తామని తెలిపారు. కాగా ఈ సంఘటనపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆరా తీశారు.

పి.గన్నవరం జనసేన ఇన్‌చార్జిగా గిడ్డి సత్యనారాయణ



పి.గన్నవరం, ఫిబ్రవరి 5: పి.గన్నవరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జిగా గిడ్డి సత్యనారాయణను నియమిస్తూ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ సోమవారం రాత్రి నియామక ఉత్తర్వులు అందించినట్లు ఉమ్మడి జిల్లాల జనసేన ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు తెలిపారు. పి.గన్నవరం మండలం ఉడిమూడి శివారు ఉడిమూడిలంక గ్రామానికి చెందిన సత్యనారాయణ తెలంగాణ రాష్ట్రం పోలీస్‌శాఖలో ఏసీగా పనిచేశారు. ఇటీవలే తన ఉద్యోగానికి రాజీనామ చేసి సోమవారం మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో అధినేత సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. పార్టీకోసం కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని అధినేత పవన్‌కల్యాణ్ సూచించినట్లు గిడ్డి సత్యనారాయణ తెలిపారు. ఆయన వెంట ఉమ్మడి జిల్లాల పార్టీ కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి రాజేష్, దొమ్మేటి సాయికృష్ణ, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, జాలెం శ్రీనివాసరాజా, నాయకులు యల్లమిల్లి చిట్టిబాబు, అడబాల తాతకాపు, సలాది బుచ్చిరాజు, తాటికాయల శ్రీనివాస్ ఉన్నారు.

దేవదాయ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్ పూజలు



ఆలయంలో దేవదాయ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్



బంగారు తిరునామం

ఆత్రేయపురం, ఫిబ్రవరి 5: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దేవదాయ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్ కేవీఎల్ హరినాథ్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు వేదపండితులు ఆశీర్వచనం ఇవ్వగా ఈవో ముదునూరి సత్యనారాయణరాజు స్వామివారి చిత్రపటం అందజేశారు. వేంకటేశ్వరస్వామికి లొల్ల గ్రామానికి చెందిన ముక్కవిల్లి శ్రీరామచంద్రమూర్తి-లక్ష్మీనరసమాంబ దంపతులు 9.6 గ్రాములతో చేయించిన బంగారు తిరునామాన్ని సమర్పించారు. సంప్రోక్షణ అనంతరం స్వామివారికి అలంకరించారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.1,90,954 లభించినట్లు ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.

ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

తొండంగి, ఫిబ్రవరి 5: కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి శివారు అన్నవరం సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద స్కూల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. సోమవారం సాయంత్రం అన్నవరం గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీను(58) అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా బెండపూడి వైపు వెళ్తున్న ప్రైవేటు స్కూల్ బస్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. తొండంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లిదండ్రుల చెంతకు యువతి

క్షేమంగా అప్పగించిన తుని రైల్వే పోలీసులు

తుని రూరల్, ఫిబ్రవరి 5: తల్లిదండ్రులపై అలిగి ఇంటి నుంచి పారిపోయిన యువతిని తుని రైల్వే పోలీసులు గుర్తించారు. అన్నవరం రైల్వే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రైల్వే పోలీసు సూర్యప్రకాష్ ఆమెను గమనించి ఆరా తీశారు. అత్తిలి పట్నానికి చెందిన వాకభట్ల నాగ సాయి దేవికగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి బాలికతో పాటు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి బాలికను అప్పగించారు.

కొండరెడ్ల గ్రామాలకు విద్యుత్

- రూ.14.96 కోట్ల అంచనా
- రంప ఐటీడీఏ పీవో సూరజ్



విద్యుత్ పనులు చేస్తున్న కార్మికులు

రంపచోడవరం, ఫిబ్రవరి 5: ఏజెన్సీలో రూ.14.96 కోట్ల అంచనా వ్యయంతో కొండరెడ్ల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా పీవీటీజీలు నివసిస్తున్న 314 గ్రామాలకు విద్యుత్ సౌకర్యంతో పాటు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 930 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించామని, ఈ నెల చివరి నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

అమలాపురం-చల్లపల్లి పంటకాల్వలో మళ్లీ మొసలి కలకలం

ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 5: అమలాపురం-చల్లపల్లి ప్రధాన పంటకాల్వలో మళ్లీ మొసలి కలకలం రేగింది. గోపవరం పంచాయతీ జయపురం వద్ద పంటకాల్వలో సోమవారం ఉదయం తమకు మొసలి కనిపించిందంటూ పలువురు మహిళలు, వృద్ధులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము మొసలిని చూశామంటూ సర్పంచ్ కుంచే బుల్లియ్యకు గ్రామస్తులు వివరించారు. కాల్వ పక్కనే నివాసముంటున్న తమ కుటుంబాలకు మొసలి వల్ల ఎటువంటి ప్రమాదం సంభవించకుండా చూడాలని మొరపెట్టుకున్నారు. అధికారులతో మాట్లాడి అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటానని సర్పంచ్ హామీ ఇచ్చారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

కాకినాడ

రేపు జయహో బీసీ సమావేశం

తాళ్లరేవు, ఫిబ్రవరి 5: తాళ్లరేవు టీడీపీ కార్యాలయం వద్ద బుధవారం జరుగనున్న జయహో బీసీ సమావేశానికి సన్నాహక సమావేశం బీసీ సెల్ మండలాధ్యక్షుడు జుత్తుక శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. మండలంలో 17గ్రామాల బీసీ నేతలు సమావేశ ఏర్పాట్లపై చర్చించారు. మండల గంగుమార్తునారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, దూళిపూడి వెంకటరమణ, నడింపల్లి వినోద్, కట్టా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పులమయం చేసిన జగన్

» టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ » వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



టీడీపీలో చేరినవారితో జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, ఫిబ్రవరి 5: ఒక్క చాన్స్ అని జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ మండిపడ్డారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు గండేపల్లి మండల తెలుగు రైతు అధ్యక్షుడు అడబాల భాస్కరరావు,నేదూరి ఉపేంద్రరావు ఆధ్వర్యంలో బల్ల దానుబాబు, నేదూరి అమ్మన్న, మలిరెడ్డి వెంకటేశులు, అడ్డంకి రాంబాబు, అడ్డంకి శివయ్య తదితర 35 కుటుంబాలు సోమవారం నెహ్రూ సమక్షంలో టీడీపీలోకి చేరారు. వారికి నెహ్రూ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నెహ్రూ మాట్లాడుతూ ఒక్క చాన్స్ ఇచ్చినందుకు ప్రజలంతా బలయ్యేలా బాధపడుతూనే ఉన్నారన్నారు. వివరికి దేవుడే దిక్కు అనే పరిస్థితి జగన్మోహన్ రెడ్డి వల్లనని వ్యాఖ్యానించారు. కానీ మన రాతను తిరగరాసే శక్తి మన చేతుల్లోనే ఉందని నెహ్రూ ఉద్బోధించారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసి టీడీపీ, జనసేన ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, రేఖ బుల్లిరాజు, దార్ల సీతారామయ్య, సు బకిబల్లి రాజు, పాలంశెట్టి బాబీ, చిట్యాల అప్పారావు, వేమల త్రిమూర్తులు ఉన్నారు.

'వచ్చేది టీడీపీ ప్రభుత్వమే'

తుని రూరల్, ఫిబ్రవరి 5: రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు అన్నారు. తిమ్మాపురం గ్రామంలో టీడీపీ సీనియర్ నేత పోలిశాటి శేషగిరి ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. చేరిన వారిలో రెడ్డి దొరబ్బాయి, కనిరెడ్డి సత్యనారాయణ, జీను మాణిక్యాలు, జీను మల్లిబాబు, జీను సంతోష్, కర్రి గంగరావు, కర్రి ఉమా, కర్రి రామచంద్ర, రెడ్డి శివ, రెడ్డి చక్రరావు, చుట్టూరి నాగసత్యనారాయణ, గెడ్డం రాంబాబు పలు కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు అప్పన్న రమేష్, మాజీ సర్పంచ్ కాపారపుఅబ్బులు,శెట్టి అప్పారావు ఉన్నారు.



టీడీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కృష్ణుడు

తహశీల్దార్ల బాధ్యతల స్వీకరణ

పెద్దాపురం, ఫిబ్రవరి 5: పెద్దాపురం తహశీల్దార్‌గా ఎస్.శ్రీనివాసరెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఈయన ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకూ తహశీల్దార్‌గా పనిచేసిన వజ్రపు జితేంద్ర ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఆర్డీవో సీతారామారావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండల వీఆర్వోలు తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రత్తిపాడులో...

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు తహశీల్దార్‌గా ఎస్.నరసింహారావు బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ తహశీల్దార్‌గా పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన తహశీల్దార్ గోపాలకృష్ణ ఏలూరు జిల్లా చింతలపూడి తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు. నరసింహారావును స్థానిక వీసీసీ సభ్యుడు దర్శా కోటశ్రీను, నాయకులు, మండల వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

గండేపల్లిలో...

గండేపల్లి: గండేపల్లి తహశీల్దార్‌గా జె.విరంజీవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తహశీల్దార్‌గా కొనసాగిన కేవీ సత్యనారాయణ కృష్ణా జిల్లా మానిడిముక్కల మండలానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌కు డిప్యూటీ తహశీల్దార్ సోహెద్‌వివ్రభారతి, ఆర్ఐ సురేష్, జూనియర్ అసిస్టెంట్ రవికిరణ్, సిబ్బంది కుమార్, మహేష్, వీఆర్వోలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

జగ్గంపేటలో...

జగ్గంపేట: జగ్గంపేట తహశీల్దార్‌గా ఎం.సూర్యారావు బాధ్యతలు స్వీకరించారు. ఆయన జగ్గయ్యపేట తహశీల్దార్‌గా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు తహశీల్దార్‌గా పనిచేసిన బి.శ్రీదేవి వదోన్నతిపై కృష్ణా జిల్లా వెళ్లారు.

కోటనందూరులో...

కోటనందూరు: కోటనందూరు తహశీల్దార్‌గా ఇంతియాజ్‌పాషా బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో ఎంగా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన కుక్కరాజు ఋచి డిప్యూటీ తహశీల్దార్‌గా బదిలీ అయ్యి వెళ్లారు.

తొండంగిలో...

తొండంగి: తొండంగి తహశీల్దార్‌గా జి.బాలకృష్ణారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా గంపల గూడెం తహశీల్దార్‌గా పనిచేసిన ఆయన బదిలీపై తొండంగి మండలానికి వచ్చారు. ఆయనకు సత్యాలయ సిబ్బందితో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు అభినందనలు తెలిపారు.

'లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు'

పెద్దాపురం, ఫిబ్రవరి 5: నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో జె.సీతారామారావు హెచ్చరించారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో ఆధ్వర్యంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో పి.సరిత అధ్యక్షతన అవగాహన నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ అల్ట్రా సౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణ పరీక్షలకు ఉపయోగించడం చట్టరీత్యా నేరమన్నారు. డాక్టర్ సరిత మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్ పరిధిలో స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్సు, ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు సత్యదేవ్, ఉమాదేవి, సత్యవంశీ, మాధురి, సభ్యులు కందుల వెంకటారావు, వానవి తదితరులు పాల్గొన్నారు.

'పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి'

సర్పవరం జంక్షన్, ఫిబ్రవరి 5: వలసపాకల గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ ఏపీ గ్రామ పంచాయతీ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం వలసపాకల పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి డీపీవోకు వినతిపత్రం అందించినట్లు సీఐటీయూ కాకినాడ రూరల్ కార్యదర్శి టి.రాజా, మేడిశెట్టి వెంకటరమణ తెలిపారు. కార్మికుల వేతనాల పెంపుదల కోసం గతేడాది మార్చి 28న సెక్రటరీకి వినతి పత్రం అందించామన్నారు. నిధులు లేవని, పెంచుతామని హామీ ఇచ్చిన కార్యదర్శి వేతనాలు పెంచలేదన్నారు. సిబ్బంది పీఎఫ్ 1.70 లక్షల బకాయి ఉండగా వాటిని తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.అబ్బాయి, వీరబాబు, మునలయ్య, శ్రీను, శివ, అప్పలరాజు,వరలక్ష్మి ఉన్నారు.

'శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి'

గొల్లప్రోలు రూరల్, ఫిబ్రవరి 5: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని పిఠాపురం సీఐ శ్రీనివాస్ కోరారు. గొల్లప్రోలు మండలం కొడవలిలో సోమవారం సాయంత్రం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, వర్గాల ప్రతినిధులతో శాంతికమిటీ ఏర్పాటు చేశారు. గ్రామంలోని అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ ఉన్నారు.

'బీజేపీని తిరస్కరించాలి'

సర్పవరం జంక్షన్, ఫిబ్రవరి 5: ఈపీఎఫ్ పెన్షనర్లకు న్యాయపరమైన కనీస పెన్షన్ రూ.9వేలు చేయకుండా నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తున్న కేంద్రంలోని బీజేపీ, అనుబంధపార్టీలకు ఓటు వేయకుండా తిరస్కరించాలని ఈపీఎఫ్ పెన్షనర్లకు ఏపీఆర్పీఏ పిలుపునిచ్చింది. సోమవారం ఆలిండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపీఎఫ్ పెన్షన్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం బోట్‌క్లబ్ పార్కు సమీపంలో గల ఈపీఎఫ్ ఆఫీసు వద్ద రిలే నిరాహార దీక్షలు చేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి కేసిరెడ్డిరాజు, సీహెచ్.సత్యనారాయణరాజు మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలు ఈనెల 9వ వరకు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రమణమూర్తి, బాబూరావు వీరభద్రరావు, రామదాసు, నూకరాజు, మోహన్, మురళీబుల సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

'షర్మిల పర్యటనను విజయవంతం చేయాలి'

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 5: ఈ నెల 9న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి తుని పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ కోఆర్డినేటర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమ్మిడి వెంకట్రావు కోరారు. మండలంలోని పోదురుపాక, బొందూరు, పాండవుల పాలెం, ఉత్తరకంచి, పెద్దిపాలెం, వేమవరపాలెం, రౌతులపూడి గ్రామాల్లో సోమవారం ఆయన ఇంటింటి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కొప్పన కోటేశ్వరరావు, బి.రాజా, డి.రాజబాబు, డి.వంద్రశేఖర్ తదితరులున్నారు.

లిబరేషన్ కార్యకర్తల ధర్నా

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 5: ప్రత్తిపాడులో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ కార్యకర్తలు సోమవారం ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. విభజన హామీలు, ప్రత్యేక హోదా వంటివి నెరవేర్చాలని నినాదాలు చేశారు. మండలంలో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని సాగుదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ నరసింహారావుకు లిబరేషన్ నాయకులు అందజేశారు. ఆందోళనలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు బుగత బంగార్రావు, జిల్లా నాయకుడు ఏసుపాద అర్జునరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రేమట్ల సింహాచలం, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రాజాల రత్నం, లిబరేషన్ నాయకులు తాడి నాగేశ్వరరావు, చిన్నం సింహాచలం, లోడా అప్పారావు, తూము చల్లబాబు, అనుసూరి లక్ష్మి ఉన్నారు.

జగ్గంపేటలో అన్న క్యాంటీన్

జగ్గంపేట, ఫిబ్రవరి 5: ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో జిల్లా టీడీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు చాగంటి సత్యనారాయణమూర్తి తనయుడు సాయి ఉదయ్ ఆర్థిక సాయంతో సహపంక్తి ఏర్పాటు చేసిన భోజనాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాంబశివ పేదలకు వడ్డించారు. కార్యక్రమంలో జీను మణిబాబు, రేఖబుల్లిరాజు, దాపర్తి సీతారామయ్య యిప్పర్ల బాబీ, వేములకొండ జోగారావు, రాయి సాయి, సుంకవల్లి వీర వెంకట సత్యనారాయణ, దేగల సత్తిబాబు, బొండా రాజేష్, పేల మహేష్, కోడూరి రమేష్, ఎండికాజా, అప్పన వీరభూస్నయ్య కిషోర్ పాల్గొన్నారు.

కిసాన్‌మోర్చా నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 5: బీజేపీ అనుబంధ విభాగం జిల్లా కిసాన్‌మోర్చా నూతన కార్యవర్గ కమిటీని సోమవారం ఆ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి సత్తిరాజు ప్రకటించారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎస్.సత్తిరాజు, ఉపాధ్యక్షులుగా బి.వెంకటేశ్వరరావు, పడాల శ్రీను, వి.మాణిక్యం, ఎస్.వీరభద్రరావు, గనిరాజు, ప్రధాన కార్యదర్శులుగా జలకర్ల సత్యనారాయణ, బంగారు రమణబాబు, కార్యదర్శులుగా పెంకే వెంకటరమణ, ఆచంట శ్రీనివాస్, పాలుర్తి సూర్యనారాయణ, దేవరకార్యదర్శి యాదవ్, కోశాధికారిగా పల్లా ప్రసాద్‌తో 15 మందితో కార్యవర్గ కమిటీని నూతనంగా ఏర్పాటైనట్లు తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బోలిశెట్టి రామకృష్ణ, పెండెం బాబ్జీ, ఒసుల నాగబాబు, జయశ్రీ తదితరులు ఉన్నారు.

'విగ్రహాన్ని తొలగించిన వారిని అరెస్టు చేయాలి'

తాళ్లరేవు, ఫిబ్రవరి 5: కాకినాడ గర్ల్స్ పాలిటెక్నిక్ ప్రాంతం వద్ద జ్యోతిరావ్‌ఫూలే విగ్రహాన్ని తొలగించిన వారిని అరెస్టు చేయాలని బీసీ నేతలు మందాల గంగసూర్యనారాయణ, పిల్లి సత్తిబాబు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీలను అణచివేస్తుందని, స్థానిక ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ విగ్రహాన్ని నేనే తొలగించానని చెప్పడం దారుణమన్నారు. బీసీ నేతలు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే విగ్రహావిష్కరణ

కరప, ఫిబ్రవరి 5: కరపలో కురసాల సురేష్‌బాబు జ్ఞాపకార్థం ఆయన తండ్రి నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కురసాల సత్యనారాయణ సమకూర్చిన రూ.1.10 లక్షలతో సమకూర్చిన మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాన్ని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఆవిష్కరించారు. సామాజిక మందిరానికి చెరువు చుట్టూ రూ.1.30కోట్లతో నిర్మించిన వాకింగ్ ట్రాక్, రూ.150 కోట్లతో శెట్టిబలిజ కల్యాణమండపానికి ప్రారంభోత్సవం చేశారు. మండల యూత్ అధ్యక్షులు పెంకే సత్తిబాబు, పార్టీ మండలాధ్యక్షులు చింతా శేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైసీపీ నాయకులు పెంకే సత్తిబాబు, మండల శెట్టిబలిజ సామాజిక సేవా సంఘం అధ్యక్షులు నవాశెట్టి చంద్రబోస్, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, జడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్నాపుల సీతారామాంజనేయులు, వైస్ ఛైర్మన్ అనిల్ పార్వతి, ఎంపీపీ పెంకే భీమేశ్వరరావు పాల్గొన్నారు.



కరపలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఖాళీ స్థలాలను కబ్జా చేస్తున్న వైసీపీ

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ



వైసీపీ కౌన్సిలర్లు కబ్జాలు పాల్పడుతున్నారంటూ సదరు స్థలాలు చూపుతున్న వర్మ

పిఠాపురం, ఫిబ్రవరి 5: పిఠాపురం జగ్గయ్య చెరువు కాలనీలో ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని ఖాళీ స్థలాలను వైసీపీ కౌన్సిలర్లు కబ్జా చేస్తున్నారని, వీటి విలువ రూ.70కోట్లు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ ఆరోపించారు. జగ్గయ్య చెరువు కాలనీలో సోమవారం ఆయన స్థానికులతో కలిసి కబ్జాకు గురవుతున్న స్థలాలను పరిశీలించారు. ఆక్రమణలకు గురవుతున్న స్థలాల వద్ద వర్మ సెల్ఫీ తీసుకుని వైసీపీ కౌన్సిలర్ల చేతిలో కబ్జాకు గురైన నిరుపేదల స్థలాలుఇవి అని పేదల పాలిట దుస్థితి అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. వర్మ మాట్లాడుతూ మరణించిన ఎమ్మెల్యే పేరు మీద పట్టాలు పుట్టిస్తూ పేదల పట్టాలను కౌన్సిలర్లు వెనుకేసుకుంటున్నారని ఆరోపించారు. ఎంపీ, ఎమ్మెల్యే అనుచరులు ఎకరం భూమిని ఠాణాలో పెట్టుకుని చేశారని, దాని పక్కనే 3సెంట్లలో పిల్లర్స్ వేసి నిర్మాణాలు చేపట్టారని దీనిపై ఫిర్యాదులు వచ్చినా అధికారులు స్పందించకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆఖరికి పార్కులు కూడా వదలడం లేదని తెలిపారు. దీనిపై కలెక్టరు విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, వార్డు ఇన్‌చార్జి వాసంశెట్టి సూరిబాబు, ఆగంటి లోవ, సంతోష్, కర్రి లోవరాజు, గరపాటి రమణ, గాయత్రి, దుర్గాప్రసాద్, వెలిశి, తునుకులయ్య, బేబి, నూకరాజు, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండేపూడి ప్రకాష్, పిల్లి చిన్నా, దేవరపల్లి రామారావు, నామా దొరబాబు, కొంపెల్లి శ్రీను, సోము సత్యనారాయణ, నల్లా శ్రీను, మొల్లి నాగమురళీరాజు ఉన్నారు.

'టీడీపీలో చేరుతున్న తటస్థులు'

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 5: టీడీపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పలువురు తటస్థులు టీడీపీలో చేరుతున్నారని సిటీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. కొండబాబును సోమవారం ఆయన నివాసంలో రామచంద్రాపురం నియోజకవర్గ నేత, రేడియాలజిస్ట్ కాదా వెంకట రమణ, కాకినాడకు చెందిన డాక్టర్ కొండమూరి సత్యనారాయణ వారి అనుచరులతో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి టీడీపీ కండువాలు వేసి పుష్పగుచ్ఛాలు అందించి వనమాడి ఆహ్వానించారు. టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు గ్రంధి బాబ్జీ, ఎస్.వెంకటరావు, గుబలసాయిబాబు, తుమ్మల రమేష్, వెమ్మి బాలాజీ, బచ్చు శేఖర్, ఎస్‌కే రహీమ్, మేడిశెట్టి చిన్ని, ఎండీ అన్సర్ పాల్గొన్నారు.

'రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి'

పిఠాపురం, ఫిబ్రవరి 5: పట్టణంలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు తమ పరిధిలోని వార్డు సచివాలయాలకు వచ్చి రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని కాకినాడ ఆర్డీవో కిషోర్ సూచించారు. పట్టణంలోని వార్డు సచివాలయాల్లో జరుగుతున్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించారు. పిఠాపురంలోని 7లేఅవుట్లల్లో 3,700మందికి ఇళ్లస్థలాలు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం ఇళ్లస్థలాలకు సంబంధించిన పంపిణీ దారుడు చదును చేయవలసిన అవసరం లేదన్నాట్లుగా రిజిస్ట్రేషన్ వేయడం ఉపయోగమన్నారు.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పరిశీలన

కార్పొరేషన్ (కాకినాడ), ఫిబ్రవరి 5: నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను నగరపాలక సంస్థ కమిషనర్ నాగనరసింహారావు సోమవారం పరిశీలించారు. గాంధీనగర్, ఏటిమొగ నేతాజీ పార్కు, సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్న విధానాన్ని పర్యవేక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయా లేదా పరిశీలించారు. సచివాలయ కార్యదర్శులు, వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆయా సచివాలయాల పరిధిలో ప్రభుత్వం తరుపున వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు రిజిస్ట్రేషన్ చేస్తారని చెప్పారు.

జేవీవీ రాష్ట్రస్థాయి సైన్సు కళాయాత్ర

పిఠాపురం, ఫిబ్రవరి 5: ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యమని జేవీవీ నాయకులు అన్నారు. జేవీవీ రాష్ట్రస్థాయి సైన్సు కళాయాత్ర సోమవారం పిఠాపురం చేరుకుంది. ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నృత్యరూపకాలు, నాటికలు ప్రదర్శించారు. మేజిక్, సైన్స్ ప్రయోగాలతో ఆనాహిత కలిగించారు. యువత మూఢవిశ్వాసాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.శేషరావు, జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షుడు వి.సత్యనారాయణరెడ్డి, కళాయాత్ర కన్వీనర్ కన్నబాబు, మేనేజరు మురళీ, మద్యపాన వ్యతిరేక ప్రచారకమిటీ జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

గంగనాపల్లిలో 'బాబుష్యూరిటీ'

కాకినాడ రూరల్, ఫిబ్రవరి 5: రూరల్ మండలం గంగనాపల్లిలో సోమవారం బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ 6గ్యారంటీలపైవివరించి కరపత్రాలను పంచారు. ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15000 చొప్పున ఇస్తారన్నారు. చంద్రబాబు సీఎం అయిన వెంటనే పథకాలను అమలుచేస్తారన్నారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు నాగబాబు, శ్రీను,రమణ, ప్రకాష్, గోవిదు, నాగేశ్వరరావు, నిరంజన్ తదితరులున్నారు.

రజకుల బల్లల పండుగ

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 5: ఏలేశ్వరంలో సోమవారం రజకుల బల్లల పండుగ నిర్వహించారు. రజకసంఘం అధ్యక్షుడు పాకల పాటి సోమరాజు ఆధ్వర్యంలో కులదైవమైన సాంబశివుడిని రజకులు ఊరేగించారు. రజకసంఘం ఉపాధ్యక్షుడు మట్టే కనకరాజు, సంఘం పెద్దలు తోకాడ సాంబ, తమలసింగ్ రాఘవ, జాజిమొగ్గల సతీష్, వల్లంకి నూకరాజు, ఆమలాపుక్రిను, సత్యలక్ష్మి, శేషగిరిరావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం నిరసన

తాళ్లరేవు, ఫిబ్రవరి 5: వొల్లంగి భూముల్లో పట్టాలు ఇవ్వాలని కోరుతూ లబ్దిదారులు నల్ల రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకుని సోమవారం ఆరోగ్య నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నేత కట్టా త్రిమూర్తులు మాట్లాడుతూ వొల్లంగి లబ్దిదారులకు ఇళ్ల పట్టాలివ్వాలనే ఉద్యమం ఆగదని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

కర్రసాము పోటీల్లో ప్రతిభ

పెద్దాపురం, ఫిబ్రవరి 5: స్థానిక శ్రీవాత్సవ్ సిద్ధార్థ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు కర్రసాములో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల డైరెక్టర్ సీహెచ్.విజయ్‌ప్రకాష్ పేర్కొన్నారు. 9వ తరగతి చదువుతున్న సుధీర్ రోషన్ నాయుడు, రామచంద్ర భూపాల్ వెండి పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ ఎంవీఎస్ఎన్ మూర్తి తదితరులు అభినందించారు.

సీసీ రహదారికి శంకుస్థాపన

రౌతులపూడి, ఫిబ్రవరి 5: మాలగూడెంలో నూతనంగా నిర్మించే సీసీ రహదారికి టీడీపీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ తమరాల సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధికి చెందకుండా పంచాయతీలో నిధులు పక్కదారి మళ్లించి సర్పంచ్‌ పెత్తనం లేకుండా ప్రభుత్వం హక్కులు కాలరాసిందన్నారు.

పెద్దాపురంలో 'స్పందన'

పెద్దాపురం, ఫిబ్రవరి 5: ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆర్డీవో జె.సీతారామారావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. స్పందనలో సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు.

రక్తదాన శిబిరం

పెద్దాపురం, ఫిబ్రవరి 5: రోటరీ క్లబ్ సహకారంతో సాయిసేవా గ్రూప్ ఆధ్వర్యంలో స్థానిక తాళ్లూరి వారి సత్రం సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 150 మంది రక్తదానం చేశారు. ఆర్టీఎల్ రమేష్ కుమార్, రాజా కొరిడ్డ సాయిసేవా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

జగ్గంపేట, ఫిబ్రవరి 5: రంగపల్లినగర్‌లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని రైతుకూలీ సంఘం నేత వీరబ్రహ్మయ్యలు డిమాండ్ చేశారు. దాతల సహకారంతో పేదలకు బియ్యం పంపిణీ చేశారు.సురేష్, శ్రీను పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో బ్రిడ్జి నిర్మాణం అడ్డగింత

జనసేన కాకినాడ రూరల్ ఇన్‌చార్జి



మహిళలతో మాట్లాడుతున్న పంతం నానాజీ

సర్పవరం జంక్షన్, ఫిబ్రవరి 5: ప్రజల సౌకర్యార్థం టీడీపీ హయాంలో మంజూరైన వలసపాకల బ్రిడ్జి నిర్మాణాన్ని రాజకీయ కక్షతో వైసీపీ అడ్డుకుందని, టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ బ్రిడ్జి నిర్మించి ప్రజలు ప్రయాణ వెతలు తీరుస్తామని జనసేన పార్టీ కాకినాడ రూరల్ ఇన్‌చార్జ్ పంతం నానాజీ తెలిపారు. జనం కోసం పవన్-పవన్ కోసం మనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉమ్మడి కార్యాచరణలో భాగంగా టీడీపీ,జనసేన నాయకులతో కలిసి సూర్యారావుపేట శివారు షైనోరోపేటలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని సంక్షేమ కార్యక్రమాల నివేదిస్తున్న కరపత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్తు లైట్లు, లోటల్లోకి సమస్యతో ప్రజలు బాధపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తాగునీటి కోసం కోట్లాది నిధులు వెచ్చిస్తున్నామని గొప్పలు చెబుతున్న పాలకులు నేటిమాటలు మారాయన్నారు. తీవ్ర తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల కోరికపై అధికారంలోకి రాబోయేది ప్రజా ప్రభుత్వం టీడీపీ-జనసేనేనన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు రాందేవు సీతయ్యదొర, యజ్జల బాబ్జీ, తోలేం రామకృష్ణ, కరెడ్ల గోవింద, సోది ముసలయ్య, ఎల్లబోయిన రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో న్యాయవాదుల ఆందోళన



వంటావార్పులో పాల్గొన్న సత్యప్రభ, నేతలు

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 5: బార్ అసోసియేషన్ భవనం కోసం 2023కు వ్యతిరేకంగా సోమవారం ప్రత్తిపాడు న్యాయవాదులు విధుల బహిష్కరించి వంటా వార్పు ఆందోళన నిర్వహించారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద న్యాయవాదులు చేపట్టిన ఆందోళనకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వరుపుల సత్యప్రభ రాజా, టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. సత్యప్రభ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కుచట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వత్సవాయి సూర్యనారాయణరాజు (బాబ్జీ), అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ ముదునూరి మురళీకృష్ణంరాజు, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నాయకులు కొమ్మూరి కన్నబాబు, వెన్న శివ, అమరాది వెంకట్రామా, మూదినారాయణ స్వామి, జలగంపుల ప్రభాకరరావు, పర్వత సురేష్, మాజీ సర్పంచ్ యాళ్ల చిట్టిశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లయ్య, న్యాయవాదులు చలంకొని రామకృష్ణ, వి.మధుబాబు, అనసూయ దేవి తదితరులు ఉన్నారు.

'పెద్దిరెడ్డి దిగజారుడు మాటలు మానుకోవాలి'

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 5: వైసీపీ సోషల్ మీడియాలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కించపరుస్తూ ట్రోల్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధ్యత గల మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిగజారుడు మాటలు మానుకోవాలని కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుకోటి పాండురంగారావు ధ్వజమెత్తారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమ మాట్లాడాల్సిన వచ్చే అంతకంటే ఎక్కువగా మాట్లాడగలమని వైసీపీ నాయకులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. దేశంలో అత్యున్నత చరిత్రగల కాంగ్రెస్‌ని అవమానకరంగా శవ రూపంలో పోల్చి పెద్దిరెడ్డి మాట్లాడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన చరిత్రగల కాంగ్రెస్ ఒడిదుడుకులు సహజమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటరమణ, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటరమణ, కాకినాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల గాంధీరాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి వాసు, డీసీసీ అధికార ప్రతినిధి వల్లూరి రామాజాస్, సిటీ మహిళ అధ్యక్షురాలు బత్తిన లలిత ఉన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

'సమస్యలు పరిష్కరించాలి'

కార్పొరేషన్ (కాకినాడ), ఫిబ్రవరి 5: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడంతో చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాల్లో ఆయన అదనపు కమిషనర్ నాగనరసింహారావు, వివిధ విభాగాధిపతులతో కలిసి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. డయల్ యువర్ కమిషనర్‌కు 28, స్పందనలో 11 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

'మృతుల ఓట్లు తొలగించాలి'

రౌతులపూడి, ఫిబ్రవరి 5: ఓటర్ల లిస్టులో డబుల్ ఎంట్రీలు, మృతుల ఓట్లు తొలగించాలని ఎస్.పైడిపాల గ్రామానికి చెందిన టీడీపీ నేత ఈగల సత్తిబాబు స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 80 మందికి పైగా మృతుల పేర్లు ఇంకా ఓటర్ లిస్టులో చూపిస్తున్నాయన్నారు. అనేక సార్లు బీఎల్‌వోలకు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పేవారన్నారు. తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోలేదని, ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తొలగించాలని కోరారు.

వలసపాకల ఇన్‌చార్జి కార్యదర్శిగా సత్యనారాయణ

సర్పవరం జంక్షన్, ఫిబ్రవరి 5: కాకినాడ రూరల్ వలసపాకల గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా ఇంద్రపాలెం కార్యదర్శి బి.సత్యనారాయణను నియమిస్తూ ఎంపీడీవో బి.రమేష్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు.

'చోరీలు అరికట్టేందుకు చర్యలు'

గండేపల్లి, ఫిబ్రవరి 5: చోరీలు అరికట్టేందుకు పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఇటీవల గండేపల్లిలో 5 ట్రాన్స్‌ఫార్మర్లు దొంగిలించిన నేపథ్యంలో గండేపల్లి ఎలక్ట్రికల్ కార్యాలయ ఆవరణలో ఎస్ఈ టీ.మూర్తి, డీఈ రత్నాలరావు, విజిలెన్స్ సీఐ నాగ మోహనరెడ్డి, ఎస్ఐ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏఈ సునీత రైతులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ చోరీ చేస్తున్న ముఠాలను త్వరలో పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే పోలీస్ గస్తీ కూడా నిర్వహించామన్నారు. రైతులు కూడా వారిని పట్టుకునేందుకు సహకరించాలని, గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులు వెంపాటి రాజు, యర్రంశెట్టి శివ, కాళీ, సురేష్ ఉన్నారు.

'రైతులు సహకరించాలి'

సామర్లకోట, ఫిబ్రవరి 5: పొలాల్లో వ్యవసాయదారు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు ఇటీవల పెరిగి పంటనష్టపోతున్నందున విద్యుత్, పోలీసు అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టామని, రైతులు సైతం సహకరించాలని సామర్లకోట విద్యుత్ ఏడీఈ కిరణ్ పేర్కొన్నారు. సామర్లకోట, పెద్దాపురం, గండేపల్లి తదితర ప్రాంతాల్లో ఇటీవల వ్యవసాయదారు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ కాయిల్ చోరీలు పెరిగిపోయినందున సామర్లకోట విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో 2శాఖల సమన్వయంతో నిఘా పెంచామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ వెల్డింగ్ బాకాలు పెట్టించడం ద్వారా చోరీలు నిరోధించవచ్చన్నారు. ఎస్‌హెచ్‌వో ఎస్ఐ సుమంత్, ఏఈ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

'అత్యవసర మందులపై జీఎస్టీ తొలగించాలి'

కాకినాడ సిటీ, ఫిబ్రవరి 5: అత్యవసర మందులపై జీఎస్టీ తొలగించాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈనెల 7 నుంచి 9 వరకు విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో నిర్వహించనున్న ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కౌన్సిల్ సమావేశాల పోస్టర్‌ను ఇంద్రపాలెం బ్రిడ్జి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కాకినాడ నగర అధ్యక్షుడు స్వామి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ వెంకన్న, కార్యదర్శి బీహెచ్.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పాదయాత్ర భక్తులకు అల్పాహారం

సామర్లకోట, ఫిబ్రవరి 5: మండలంలోని అచ్చంపేట పాదయాత్ర శిబిరం అయ్యప్ప పంచారామక్షేత్రాలయం నుంచి రతకుల్ల పాదయాత్రగా భద్రాచలానికి బయలుదేరిన 300 మంది భక్తులకు ఏడీబీ రోడ్డులోని పామాయిల్ తోట వద్ద అల్పాహారాన్ని తెలుగుదేశం పార్టీ నేత, మాజీ జడ్పీటీసీ గుమ్మళ్ల విజయలక్ష్మీరామకృష్ణ సౌజన్యంతో అందజేశారు. పాదయాత్ర నిర్వాహకులు వాసుదేవ గురుస్వామి, పాలపర్ల శేఖర్, వింటి బాబ్జీ పాల్గొన్నారు.

కాకినాడలో 'మేము సిద్ధం'

కార్పొరేషన్ (కాకినాడ), ఫిబ్రవరి 5: రాష్ట్రంలో మళ్లీ సీఎం జగన్, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించి పంపేందుకు సిద్ధమని జనసేన సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ అన్నారు. రామకృష్ణారావుపేటలో ఆనందభారతి గ్రౌండ్‌లో డాక్టర్ బాబు, జాడా రాజు ఆధ్వర్యంలో మేము సిద్ధం కార్యక్రమం జరిగింది. ముత్తా మాట్లాడుతూ ఎవరి మేలు పేదలకు సేవ కల్పించే విషయంలో వైసీపీ తీరిగా విఫలమయ్యిందన్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి బదే కృష్ణ, మనోహర్‌లాల్ గుప్తా పాల్గొన్నారు.